


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 19 జూన్ 2025 | 12 పేజీలు


# వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం





- నారు మడులను సిద్ధం చేస్తున్న అన్నదాతలు..
- వర్షాలు సకాలంలో కురిస్తేనే అధికంగా వరి సాగు..
- "ఎగువ మానేరు జలాశయం" పైనే రైతన్నల ఆశలు..
- గతేడాది మండలంలో 18 వేల ఎకరాలవరకు వరిసాగు...
- సాగు పనుల్లో అన్నదాతలు బిజీబిజీ

2లో

సూర్య గంభీరావుపేట

రుతు పవనాలు ఈ సారి ముందుగానే ప్రవేశహించడంతో తొలకరి జల్లులు పులకరించడంతో అన్నదాతలు వానకాలం సాగుకు శ్రీకారం చుట్టారు. మృగశిర కార్తెలోనే వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. పశువుల పేడ ఎరువులు చల్లడం పొలాల్లో ఉన్న కొయ్యలు మొదళ్లు తొలగించి భూములను చదును చేయడంలో రైతులు నిమగ్నమయ్యారు.దుక్కులు దున్నుతూ నారు మల్లు సిద్ధం చేసుకుంటున్నారు.

### అనారోగ్యంతో కాలు కోల్పోయిన సూర్య రిపోర్టర్‌కు

## తోటి పాత్రికేయుల చేయూత

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి బోనాల వెంకటేష్ ఆధ్వర్యంలో విరాళం అందజేత**

సూర్య జగిత్యాల ప్రతినిధి

ఇటీవల అనారోగ్య కారణాల వలన కాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్సి ఇంచార్జి గోరుమంతుల నారాయణకు సూర్య దినపత్రిక కరీంనగర్ యూనిట్ కుటుంబ సభ్యుల తరపున బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బోనాల వెంకటేష్ చొరవ చూపి (మిగతా 2లో)



### సర్కార్ బడి'కి

## దెయ్యం పట్టిందా..?

- ఐదు తరగతులకు ఒక్క విద్యార్థి లేరు
- తూతూ మంత్రంగా బడి బాట
- మధ్యాహ్న భోజన కార్మికురాలు రాజీనామా
- మూఢనమ్మకాలను తొలగించరు.. ప్రభుత్వ బడిని బ్రతికించరూ..



సూర్య మల్లాపూర్

2లో



# వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం...

**సూర్య గంభీరావుపేట**

నారు పోసినప్పటినుండి నెల రోజుల తర్వాత నాటుకు వస్తుంది కావున వాతావరణాన్ని బట్టి నార్లు పోసుకుంటున్నారు.వారం రోజుల నుండి వ్యవసాయ పనులలో అన్నదాతలు నిమగ్నమయ్యారు.ఈ సారి తొలకరి వర్షాలు ఏడాతేరిపి లేకుండా ముందుగానే కురవడంతో జీలుగా జనుము పెసర విత్తనాలపై రైతులు ఎక్కువగా సాగు చేయలేదు. బోరు బావుల దగ్గర నీరు అందుబాటులో ఉన్న రైతులు ముందుగానే నార్లు పోసుకుంటున్నారు. గంభీరావుపేట మండలంలో ఎగువ మానేరు జలాశయం ఆయకట్టు కింద బోర్ బావుల దగ్గర కలిపి గతేడాది దాదాపు 18 వేల ఎకరాల వరకు వరి సాగు చేశారు.ప్రస్తుతం ఎగువ మానేరు లో నీటి మట్టం దాదాపు 20 అడుగుల వరకు నీరుంది. వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే ఎగువన కూడవెల్లి పాల్వంచ వాగుల ద్వారా వరద నీరు వచ్చి చేరితేనే జలాశయం నిండుతుంది.ప్రస్తుతం బోర్ బావుల దగ్గర మాత్రమే నారు మడులను అన్నదాతలు సిద్ధం చేస్తున్నారు. జీలుగా పెసర ఎక్కడ పెరిగిన దాకాలాలు కనిపించడం లేదు.. సాగు పనుల్లో అన్నదాతలు బిజీబిజీగా ఉన్నారు.

**- వరికే ప్రాధాన్యం..**

గంభీరావుపేట మండలంలో వరి సాగుకి అత్యధిక రైతులు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడక్కడ వరి సాగు తర్వాత ఆరుతడి పంట అయిన పత్తి పంట వైపు మొగ్గుఅన్నదాతలు చూపుతున్నారు.

# సర్కార్ బడి' కి దెయ్యం పట్టిందా..?

**సూర్య మల్లాపూర్**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, అనేక వసతి సౌకర్యాలు కల్పిస్తుందని అటు ప్రభుత్వం ఇటు నాయకులు చెప్పుకొస్తున్నప్పటికి కొన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలపై కనీస పర్యవేక్షణ కరువైంది. విద్యార్థులతో కళకళలాడాల్సిన సర్కారు బడులు వెలవెలబోతున్నాయి. మండలంలోని సిరిపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు గాను ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడంతో పాఠశాల వెలవెలబోతుంది. గత కొన్ని సంవత్సరాల నుండి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. స్కూల్లో దెయ్యం ఉందంటూ కొందరు విద్యార్థులు పాఠశాలకు రావాలంటేనే భయపడే పరిస్థితికి వచ్చారు. ఈ మూఢనమ్మకం కాస్త ఇంటింటికి చేరి ఆ పాఠశాలకు విద్యార్థులను పంపడం లేదు పైగా గ్రామపంచాయతి కార్యాలయ సామగ్రి అందులోనే.. ఓ తరగతి గదిని వైద్య సిబ్బంది సబ్ సెంటర్ కి వాడటంతో చూడటానికే అసౌకర్యంగా దర్శనమిస్తుంది ఆ పాఠశాల.



అంగట్లో అన్ని వున్న అల్లుని నోట్లో శని వుందన్నట్లు ప్రభుత్వం సకల వసతులు కల్పిస్తున్నప్పటికి సంబంధిత అధికారులు ఆచరణలో పెట్టలేకపోతున్నారు. తరగతి గదులు ఇతర అవసరాలకు వాడటంతో విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాలకు పంపటానికి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో అప్పు చేసినా సరే పిల్లలను చందివించాలని ప్రైవేటు పాఠశాల బాట పడుతున్నారు. కాగా 2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించాల్సిన బడిబాట కార్యక్రమం తూతూమంత్రంగా జరిపారని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల అవగాహన కల్పించి పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా పూర్తి స్థాయిలో కృషి చేయాలేరని ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే విద్యార్థులు వున్నా లేకున్నా ఉపాధ్యాయులకు వేతనం అందుతుందే కాని వంట చేయకుండా మద్యాహ్న భోజన కార్మికులకు వేతనమే వుండదని ఇకమీదట పాఠశాలలో విద్యార్థులు చేరేలా లేరని మద్యాహ్న భోజన కార్మికురాలు రాజీనామా చేసింది. రోజురోజుకీ ప్రభుత్వ పాఠశాల దీన స్థితికి చేరుతున్నా సంబంధిత అధికారులు తమకేం పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మూడ నమ్మకాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేయాలని మేదావి వర్గం కోరుతుంది. పాఠశాలను పరిశుభ్రం చేసి మూఢనమ్మకాలను తొలగించాలని విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ బడిని బ్రతికించాలని విద్యార్థి యువత కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల్లో చలనం వస్తుందా విద్యార్థి సంఖ్యను పెంచే దిశగా కృషి చేస్తారా మూడ నమ్మకాల నిర్మూలనకు పాటుపడతార లేదా వేచి చూడాలి.

## అనారోగ్యంతో కాలు కోల్పోయిన సూర్య రిపోర్టర్ కు తోటి పాత్రికేయుల చేయూత

(మొదటి పేజి తరువాయి)

తోటి పాత్రికేయుల సహాయ సహకారాలతో సేకరించిన రూ.25,000 నారాయణ కుటుంబ సభ్యులకు కోరుట్లలోని ఎఖీన్‌పూర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి బోనాల వెంకటేష్ మాట్లాడుతూ సూర్య దినపత్రికలో పని చేస్తున్న రిపోర్టర్లను ఆపద సమయాల్లో ఆదుకోవడానికి సూర్య కరీంనగర్ యూనిట్ కార్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. సూర్య దినపత్రికలో పనిచేసే రిపోర్టర్లకు యూనిట్ కార్యాలయం ఎల్లవేళలా వెన్నంటి ఉంటుందన్నారు. వారి వెంట జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుర్రం చంద్ర శేఖర్, కోరుట్ల ప్రతినిధి బుద్దారి సతీష్, సూర్య పాత్రికేయులు నామాల రాకేష్, సుదర్శన్, నరసింహ మూర్తి తదితరులు ఉన్నారు.

## మంథని మండలంలో జూన్ 20న పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ సదస్సు

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య మంథని**



మంథని మండలం బట్టుపల్లిలో ఈనెల 20న పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం క్రింద పెద్దపెల్లి జిల్లాలో మంథని మండలం బట్టుపల్లి ను ఎంపిక చేశామని అన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపు లలో ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కుల సర్టిఫికెట్, జన ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి అర్హులకు అందించడం జరుగుతుందని అన్నారు.జూన్ 20న జరిగే పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సును సంబంధిత గిరిజనులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చిన్నారి మనీష్‌కు ఆర్థిక సహాయం అందించి ఆదుకోండి


**- జాండిల్స్ సోకి దెబ్బతిన్న లివర్**

**- లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సకు 25 లక్షలు ఖర్చు**

**- మానవతామూర్తులు ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారి జి. మనీష్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతున్నాడు. వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. సిరిసిల్ల పట్టణం బి. వై నగర్ కు చెందిన గూడూరి శేఖర్ కుమారుడైన మనీష్ కు జాండిల్స్ సోకి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని అంకుర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జాండిల్స్ వల్ల లివర్ పూర్తిగా చెడిపోగా ప్రస్తుతం చిన్నారికి లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అవసరమని వైద్యులు ధ్రువీకరించారు. చికిత్స కు 25 లక్షల వరకు ఖర్చు అవుతుందని వారు తెలిపారు. కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.చిన్నారి మనీష్ వైద్య చికిత్సకు భారీగా ఖర్చవుతోంది.



- Inj Atracurium infusion
- Inj Dexmedetomidine infusion
- Enteral feeds - 10 ml 2nd hourly

Note: Awaited reports-blood c/s,serum ceruloplasmin,ANA by IFA method,LDH,GGT,Anti LKM antibody,Anti Smooth muscle antibody,Anti IgM Hepatitis E and D,24 hrs urine copper level,PV and PF,TMS

| | | |
|---|---|---|
| Consultant Pediatric Intensivist | Consultant Pediatric Intensivist | Consultant Pediatric Intensivist |
| Dr Tanzila Sharique | Dr.T.Sujith Kumar | Dr.Naveed |
| Consultant Pediatric Intensivist | Consultant Pediatric Intensivist | Consultant Pediatric Intensivist |

ఇప్పటికే నాలుగు లక్షల వరకు ఖర్చుకాగా మరో 21 లక్షలు అవసరమవుతున్నాయి. సాధారణ కుటుంబానికి చెందిన శేఖర్ తన కుమారుడి వైద్య ఖర్చులను భరించే స్థితిలో లేరు. ఇప్పటికే ఉన్నదంతా చికిత్సకు ఖర్చు చేయగా, ఇప్పుడు దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.



చిన్నారి ప్రాణాలను కాపాడాలంటే తక్షణమే ఆర్థిక సహాయం అవసరం. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు మానవతా అదృక్పథంతో స్పందించి మనీష్ కు అండగా నిలవాలని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం అధికారులు స్పందించి తమ కొడుకును బతికించాలని వేడుకుంటున్నారు. మీరు చేసే చిన్న సాయం కూడా ఆ చిట్టి ప్రాణాన్ని నిలబెట్ట గలదు. ఆర్థిక సహాయం చేయాలనుకునేవారు నేరుగా చిన్నారి తండ్రి జి. శేఖర్‌ను సంప్రదించవచ్చు. ఆయన ఫోన్ నంబర్ .9441161257 అభం శుభం తెలియని వయసులోనే మృత్యువుతో పోరాడుతున్న చిన్నారిని ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం పెద్దపెల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జూ తనిఖీ చేశారు. సిపికి పెద్దపల్లి పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల వివరాలు, నిందితుల అరెస్ట్, రోడ్డు ప్రమాదాల నివారణపై చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపి మాట్లాడుతూ ప్రో యాక్టివ్ పోలీసింగ్




పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. తరచూ నేరాలు పాల్పడే వారిపై రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతోపాటు పీడి యాక్ట్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, రాత్రి వేళల్లో ముమ్మర పెట్రోలింగ్, డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నిర్వారణకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సర్కిల్ ఆఫీసులో అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న పలు ఫైలను పరిశీలించారు.ఎవరైనా పోలీసు రూల్స్ ను బ్రేక్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పరాయి దేశస్తుల పై యుద్ధం చేసినట్లుగా ప్రజా పాలన

**- రహదారి విస్తరణ నిర్వాసితులపై అధికారులు తీరు బాధాకరం - నిర్వాసితులకు సరైన పరిహారం అందించాలి**
**- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ ప్రధాన రహదారి విస్తరణలో నిర్వాసితుల పట్ల అధికారులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామనీ వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరాయి దేశంపై యుద్ధం చేసినట్లుగా వేకువజామునే వందలాదిమంది పోలీసులు, జెసిబి లతో అత్యవసరంగా దాడి చేయాల్సిన అవసరం ఏమీ ఉందన్నారు. ఏళ్ల తరబడిగా ఉన్న దుకాణాలు, నివాసాలు కోల్పోతున్న తరుణంలో మానవీయ కోణంలోనైనా కనీస గడువు కూడా ఇవ్వకుండా, దుకాణాల్లో సామాగ్రి ఉండగానే ఎలాంటి పరిహారం ఇవ్వకుండా అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరం అన్నారు.రహదారి విస్తరణకు తాము వ్యతిరేకం కాదు అని నిర్వాసితులు పదే పదే చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే అధికారులతో చరువచూపాల్సింది పోయి పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు.వేములవాడ పురపాలక సంఘం లో మొదటి సమావేశంలో 30 వేల రూపాయల పరిహారం ఇస్తామని సమావేశం నిర్వహించిన అధికారులు ఇప్పుడు లేకపోగా, కనీసం ఎంత పరిహారం వస్తుందో తెలుసుకుందామంటే కార్యాలయాల్లో అధికారుల జాడ కనిపించకపోగా నిర్వాసితులు తిరిగి బేజారు



అయ్యారే తప్ప వారికి కనీస సమాచారం కూడా ఇవ్వడంలో పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఎలాంటి పరిహారం ఇవ్వక ముందే ఇల్లు, దుకాణాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, రాచరిక పరిపాలనలో ఉన్నామా అని ప్రశ్నించారు.ఒక్కరికి 11 వేల రూపాయలు వస్తే పరిహారం మరొకరికి లక్ష 56 వేల రూపాయలు ఎలా వచ్చిందని, ఇన్ని తేడాలు ఉన్నాయని నిర్వాసితులు కోరినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఒక్కసారి కూడా వారితో సమావేశం నిర్వహించి చర్చించకుండా ఏకపక్షంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు మద్దతు పలకడం, నిర్వాసితులను పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై పాత కొత్త చిత్రాలను ఏర్పాటు చేస్తూ ఆలయ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన వాటిని వచ్చే అతిధులకు వివరించేందుకు ఏర్పాటు చేస్తే వాటిని కూడా తొలగించారని, మరి మీరు చేపట్టే అభివృద్ధి నివేదికలు ఛాయాచిత్రాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదన్నారు. ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

58 లక్షల రూపాయల 14వ ఆర్థిక సంఘం నిధులకు... నాలుగు చోట్ల శిలాఫలికాలు వేస్తే అది ఎమ్మెల్యే అభివృద్ధి అనుకుంటున్నాడని హాస్యం పలికారు. గోశాల విషయంలో తాము నిలదీయడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం కదిలిందని, వేములవాడలో 100 ఎకరాల్లో గోశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చొరవ చూపడానికి స్వాగతిస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా రాజన్న కోడెలను, భక్తుల మనోభావాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని,గోశాలలో ఇప్పటికి కూడా కోడేలు చనిపోతున్నాయని సమాచారం ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేష్, సీనియర్ నాయకులు కొండ కనుకయ్య, ముద్రకోల వెంకటేశం, గుడిసె సదానందం, కుమ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్ పాషా, సయ్యద్ బాబా,వెంకట్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఉమర్, రఫిక్, అసద్, సందీప్, గణేష్, రాకేష్, షాహిద్, తారక్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు వితరణ

**- సుమారు రూ. 21 వేలు విలువ చేసే సామాగ్రి అందజేత**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 1974-75 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థి , ముచ్చర్ల గ్రామానికి చెందిన వంగ లింగారెడ్డి రిటైర్డ్ టీచర్, లింగన్నపేటకు చెందిన రాఘవేంద్రరావు జ్ఞాపకార్థం వారి సతీమణి విమల, కుమారుడు మోహన్ లు మధ్యాహ్న భోజనానికి విద్యార్థిని విద్యార్థులకు 300 ల ప్లేట్లు 50 గ్లాసులు5 టబ్స్ అందించారు. విద్యార్థులకు సుమారురూ. 21వేల విలువచేసే సామాగ్రి అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం వారి సేవా దృకృథాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అశోక్ ఆంజనేయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఇట్టేడు గౌతం తల్లి ఇట్టేడు శారదమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు ఎంఎ నసీర్ అన్నయ్య ఏంఏ హాజీ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ లైశెట్టి మల్లేశం,ఎస్కే పర్వేజ్,రాహిల్,రఫీక్, షాహిద్ పాషా, విజయ్ యాదవ్,భగవాన్, ఎస్కే జలాలోద్దీన్ తదితరులు ఉన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి

**- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. రైతు భరోసా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రైతులకు నాట్లు వేసే సమయంలోనే రైతు భరోసా అందించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకున్నా సరైన సమయానికి రైతులకు, మహిళలకు, ఉద్యోగస్తులకు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్, కార్యదర్శులు గిరిధర్ రెడ్డి, లింగం గౌడ్, శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు సూడిద రాజేందర్, తిరుపతిరెడ్డి, మండే శ్రీనివాస్, గంట చిన్న లక్ష్మి, లక్ష్మారెడ్డి, రవీందర్, నాయకులు మద్రి శ్రీనివాసరెడ్డి, చెన్ని బాబు, గంట బుచ్చ గౌడ్, బందారు బాల్ రెడ్డి, మల్లారెడ్డి, రామచంద్రం, పందిర్ల శ్రీనివాస్, బాపురెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి, మల్లారం గ్రామంలో బుధవారంఅమ్మ మాట అంగన్వాడి బాట నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు పౌష్టికాహారం ఆటలు పాటలు కథలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంగ్లీష్ తెలుగు భాషలపై ప్రావిణ్యత కలగజేయుట ఆరోగ్య సంరక్షణ చేయుట పచ్చని చెట్ల మధ్య అంగన్వాడి స్కూల్ ఉన్నందున పిల్లలకు ఆక్సిజన్ అందడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య విషయంలో బాధ్యత అంగన్వాడి నిర్వహిస్తున్న ఒదున గ్రామాల్లోని 3 సంవత్సరాల పైబడి 5 సంవత్సరాల లోబడి ఉన్న ప్రతి పిల్లవాని అంగన్వాడి లో చేర్చే విధంగా అవగాహన కల్పించారు. ఈరోజ లింగంపల్లి అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సూపర్వైజర్ సరిత, గ్రామ ప్రధానోపాధ్యాయులు రవి, అంగన్వాడి టీచర్ కే వాణిశ్రీ, మల్లారం అంగన్వాడి టీచర్ లక్ష్మీ నర్సవ్వ, ఆయా ఆశా వర్కర్, సభ్యులు జ్యోతీ, రాణి గ్రామాల్లోని చిన్నపిల్లల తల్లులు, పిల్లలు పాల్గొనందుకు అంగన్వాడి స్కూల్ టీచర్ కే వాణిశ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రితో ప్రభుత్వ విప్ భేటీ

**సూర్య, వేములవాడ**




ఇటివల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకం కాబడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని బుదవారం హైదారా బాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డితో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాజన్న ప్రసాదం అందేసి కండువాతో సత్కరించారు.

# శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా కొక్కు బాలమల్లు యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట శ్రీకృష్ణ యాదవ సంఘం కార్య వర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొక్కు బాలమల్లు యాదవ్, ఉపాధ్యక్షుడిగా మారవేని మల్లేశం యాదవ్ పిల్లి మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శిగా రాజం పరశురాములు యాదవ్ సహాయ కార్యదర్శి పిల్లి బాలయ్య యాదవ్ కోశాధికారిగా రాజం పర్శురా ములు యాదవ్ సలహాదారులుగా పిల్లి గంగయ్య యాదవ్ అంబటి అనిల్ యాదవ్ పిల్లి మహేష్ యాదవ్ మారవేని మహేష్ యాదవ్ లు ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# దోచుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలు

**సూర్య, హుజురాబాద్**



కార్పొటేట్ విద్య అని హుజురాబాద్ లోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయని బిఆర్ఎస్వి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు విడపు అనురాగ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు భేఖాతారు చేస్తూ ఇష్టరాజ్యంగా తల్లిదండ్రుల వద్ద భారీగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. దీనిపై వెంటనే విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 19 జూన్ 2025 

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎదగాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరుకాగా ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. వాల్మీకి ఆవాసం ద్వారా ఉచిత ట్యూషన్ సెంటర్లు, బాల సంస్కార కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రం తో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వం వల్ల కూడా సాధ్యం కాదని యువత తమ నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధి కోసం ప్రయత్నించాలన్నారు. మనదేశంలో నైపుణ్యం గల యువత ఎంతో మంది ఉన్నారని వారు తమ స్టార్టప్ ల ద్వారా వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ దశ దాటి ప్రస్తుతం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) యుగం నడుస్తుందని ఆ దిశగా యువత తమ నైపుణ్యాలకు మరింత పదును పెట్టి జీవితము లో ఎదగాలని సూచించారు. వాల్మీకి ఆవాసం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస ప్రధాన కార్యదర్శి నందెల్లి మదన్మోహన్ రావు, కమిటీ సభ్యులు అశోక్ రావు,బెజ్జంకి సంపూర్ణ చారి, ఎలగందుల కైలాసం, గౌరిశెట్టి హరీష్, శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరగతి గదులలో కూర్చొని వారి విద్యాభ్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు యూనిఫామ్ లు, టెస్ట్ బుక్కులు, నోటుబుక్కుల సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యత విషయాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే రాము, జిల్లా సెక్టోరియల్ అధికారి చిప్ప సత్యనారాయణ, మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ చింతకింది చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**- అసెంబ్లీ అధ్యక్షులు న్యాత నవీన్**

**సూర్య - కథలాపూర్**




రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని అసెంబ్లీ అధ్యక్షుడు న్యాత నవీన్ కోరారు. బుదవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను, చేస్తున్న అభివృద్ధిని ప్రజలోకి తీసుకెళ్లాలని సూచించారు.పార్టీ కోసం పని చేసిన వారికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సముచిత స్థానం కల్పిస్తారని, ఇండియన్ యూత్ కాంగ్రెస్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలను ఎప్పటికపుడు అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఆనంతరం అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నిర్వహణ గురించి వివరించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబటి రాధ కృష్ణ, ఎన్ ఎస్ యు ఐ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి అర్జున్ గౌడ్, రాదరపు సాయి తేజ, ముద్ర కోల అనిల్, జంగ రంజిత్, ఆమెటి ప్రేమ్,పాల నవీన్, ముదాం శేఖర్, మహిపాల్, మధు రెడ్డి, సతీష్, మధుమోహన్, లవ్ కుమార్,మహేన్ తదితరులు ఉన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్లకుంట గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును బుధవారం రోజు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూభారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో పద్మావతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం

**-అంగన్వాడి కేంద్రాల ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి**

**-ప్రైవేట్ స్కూల్లు వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు**

**సూర్య కొడిమ్యాల**



బుధవారం కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సూపర్వైజర్ సుధారాణి , అంగన్వాడి టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఅమ్మ మాట - అంగన్వాడి బాటలి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా సూపెర్వైసర్ ఎన్ సుధారాణి మాట్లాడుతూ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్ లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్ కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు తదనంతరం భోజన మెనూ లో భాగంగా లిఎగ్ బిర్యానీలి పౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అరుంధతి, సుమలత,వసంత, కల్పన గర్భిణీ స్త్రీలు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గుల్లకోట గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా తెలంగాణ రాష్ట్ర, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని గుల్లకోట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ,కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 28 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను అందజేశారు. సందర్భంగా లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు

**సూర్య - కథలాపూర్**



మండల స్థాయి పోటీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎం ఈ వో లోకిని శ్రీనివాస్ ఆద్వర్యంలో బుదవారం జరిగాయి. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఫారందీప్, పి ఈ టి లు రవీందర్ రాజేష్,ఉపాద్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకం

**సూర్య జగిత్యాల అర్బన్**



వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం స్ఫూర్తిదాయకం అని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. బుధవారం వారి వర్ధంతి సందర్భంగా జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించిన శత్రువులను గడగడలాడించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆమె జీవితం నుంచి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉందని తెలిపారు. శత్రువెంత బలవంతుడైనా మొక్కవోని ధైర్యంతో స్వాభిమానం కోసం అంతిమశ్వాస వరకు పోరాడట ఆమె ఈ సమాజానికిచ్చిన సందేశంగా తెలిపారు. మహిళలు రణరంగంలో విజృంభిస్తే అపరకాళీ అవతారమే అని నిరూపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధా న కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, నారెందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, వేముల పొచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, రాజేశ్వర్ రావు, విఠల్, కొత్తకొండ భాలన్న, రాపర్తి రవి, వీరన్న, గాధసు భూమన్నా, బొంధుకురి శ్రీనివాస్, తుణికి అంజన్న, గంగాధర్, రామచంద్రం, నరేందర్, కొత్త అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు చేతుల మీదగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడంతో పాటు అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలను అందజేస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ఇంటర్ విద్యను అందించుటకు ప్రభుత్వం పలు సౌకర్యాలను అందిస్తుందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల లో ప్రవేశానికై ఎంపిక పోటీలు

**- పోటీలు ప్రారంభించిన మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

క్రీడా పాఠశాలలో ప్రవేశానికై ఎంపిక పోటీలు ప్రారంభించినట్లు కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల మహేష్ తెలిపారు. చదువు తోపాటు క్రీడల్లో రాణించాలనుకునే విద్యార్థులకు ఇదో మంచి అవకాశమన్నారు. విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేస్తూ.. కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు రాష్ట్రంలో మేడ్చల్ జిల్లాలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలా బాద్‌లో ప్రాంతీయ క్రీడా పాఠశాలలు న్నాయని. ఇందులో 2025-2026 విద్యాసం వత్సరానికి నాలుగో తరగతిలో ప్రవేశం కోసం ఎంపిక పోటీలు నిర్వహించేందుకు మూడంచెల్లో ఎంపిక ప్రక్రియ మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు



నిర్వహించనున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికై న వారికి స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం కల్పిస్తారని, అథ్లెటిక్స్, ఆర్చరీ, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, రోయింగ్, వాలీబాల్, జూడో, ఫెన్సింగ్, వెయిట్ లి ఫ్టింగ్, బాక్సింగ్, రెజ్లింగ్‌లో శిక్షణ ఇస్తారన్నారు.స్పోర్ట్స్ స్కూళ్లలో నాలుగవ తరగతిలో ప్రవేశానికి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తారని. స్పోర్ట్స్ స్కూళ్లలో సాధించే సర్టిఫికెట్లతో క్రీడా కోట కింద ప్రత్యేక రిజర్వేషన్, ఉన్నత విద్య, ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందని కాబట్టి దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మా కేనాం (అమ్మ పేరు మీద ఒక చెట్టు) జడ్.పి.హెచ్.ఎస్ శ్రీరాం పూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గారు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ రెడ్డి , కుమార్, దుర్గాప్రసాద్, మనిమాల, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలి

**- కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



స్వశక్తి మహిళా సంఘాల పని తీరు ఆధారంగా గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు బ్యాంక్ లింకేజ్ రుణాలను డిసెంబర్ నాటికి పంపిణీ చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎన్.పి.ఏ లను సున్నా చేసేందుకు కృషి చేయాలని అన్నారు.మహిళా సంఘాలకు పక్కా నిబంధనల ప్రకారం గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అన్నారు. గ్రేడింగ్ ను ర్యాండం గా క్రాస్ చెక్ చేయాలని, నిబంధనలో ప్రకారం గ్రేడింగ్ అందుతుందో లేదో పరిశీలించాలని అన్నారు. మహిళా సంఘాల సమావేశం, మినెట్స్ కాపీలను రేపటి వరకు పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సెర్ఫ్ లో సిసి పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సమావేశం నిర్వహించి పని తీరు సరి చేసుకునేలా చూడాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై దృష్టి సారించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టు పెండింగ్ పనులు జూన్ 20 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు కుట్టు కూలీ చెల్లింపులు ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని ప్రతి మహిళకు చేరేలా చూడాలని అన్నారు. ఏక రూప దుస్తులలో నెల రోజుల వరకు ఎటువంటి సమస్య వచ్చినా మళ్ళీ మహిళా సంఘాలతోనే కుట్టిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా ముదిరాజ్ కులస్తులు నిర్వహించారు. ప్రతి వర్షాకాలంకు ముందు గ్రామంలో డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని తమ కుటుంబాలను చల్లంగా చూడాలని వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గొడ్డు గోదే చల్లంగా ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కుల బాంధవులు జూలపల్లి గ్రామంలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. తమ కుల దైవమైన పెద్దమ్మ తల్లికి అనంతరం బెల్లం తో తయారు చేసిన బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు

**- పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని మెనూ వారీగా అందించాలి**

**- మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామపంచాయతీ లో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ బుధవారం గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించారు.సీషనల్ వ్యాదుల ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు.గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను,పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి,మల్టిపర్పస్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.నిర్లక్ష్య వైఖరితో పనులు చేయుచున్నారని గ్రహించి వైకుంఠధామం,నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయాలని, నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు.వాటర్ ట్యాంకును పరిశీలించి ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని గ్రామ కార్యదర్శికి ఆదేశించారు.మిగిలి ఉన్న 3 ట్రేడ్ లాసెన్స్ లను సత్వరమే రెన్యూవల్ చేయుటకై ఆదేశించారు.ఈ సందర్భంగా అంగన్వాడి,ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని మెనూ వారీగా అందించాలని అంగన్వాడి టీచర్,హెడ్ మాస్టర్ లకు సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ లోని వైద్య సిబ్బందితో కలసి ఓ ఆర్ ఎస్, జి ఐ ఎన్ సి ప్యాకెట్లను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మంథని అభివృద్ధిపై సీఎంకు మారుతి వివరించారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## తడి పొడి చెత్త సేకరణ పై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు బుధవారం తడి పొడి చెత్త సేకరణ పై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లు మాట్లాడుతూ తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేసి మొక్కలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చు అని. పొడి చెత్తను రీసైకిలింగ్ ద్వారా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజు మీ ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్త కోసం వేరువేరుగా డబ్బాలు ఏర్పాటు చేసుకొని సిబ్బందికి ఇచ్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వందరోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంలో భాగంగా పట్టణంలోని తొమ్మిదో వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూరూం లకు ఇంటి నెంబర్, విద్యుత్ మీటర్ల కోసం ప్రత్యేక కౌంటర్లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి, రాంపల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లకు ఇంటి నెంబర్, విద్యుత్ మీటర్ల కేటాయించడం కోసం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వారి సమన్వయంతో గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులపాటు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ప్రొసీడింగ్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, అప్లికేషన్ ఫారం, రెండు ఫోటోలు, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రాలతో ప్రత్యేక కౌంటర్లలో సంప్రదించాలని అన్నారు.అందుబాటులో లేని వారు సోమవారం నుండి ఇంటి నెంబర్ కోసం మున్సిపల్ కార్యాలయంలో, విద్యుత్ మీటర్ కోసం విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాల్సి ఉంటుందని తెలియజేశారు . మున్సిపల్ ఏఈ సతీష్,విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ రాజ్ కుమార్,ఏఈ లు శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని ఎక్లాస్పూర్, మంథని ప్రాంతాలకు మల్హర్ మండలం ఆడవాళ్ళపల్లి, గాదంపల్లి గ్రామాల నుండి నాటు సారాయి అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మంథని ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఏక్లాస్ పుర్ గ్రామ శివారులో బుధవారం వాహన తనిఖీలు,రూటు వాచ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనంపై నాటు సారాయి రవాణా చేస్తున్న బానోతు శ్రీను,బానోతు ప్రతిభ లను ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకొని సుమారు 6 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొన్నారు.వారీ పై చట్ట ప్రకారం కేసును నమోదు చేసి నాటు సారాయి రవాణా కోసం ఉపయోగించిన ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నారు.ఈ తనిఖీలలో ఎస్ఐ సాయికుమార్,సిబ్బంది శ్రీను లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## - ఎమ్మెల్యే సంజయ్ కుమార్ - అట్టహాసంగా జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ

**సూర్య జగిత్యాల**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులలంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ అలవాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా




మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, మాజీ జెడ్పీటీసీ మహేష్, బీఆర్ఎస్ నాయకురాలు అనురాధ, సింగిల్ విండో ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా శ్యామ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. అనంతరం ఫెడరేషన్ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. అంతకు ముందు ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

**- అధ్యక్షుడుగా సంజీవరాజు**

**- కార్యదర్శిగా రవీందర్ రావు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ద్యావర సంజీవ రాజు (సూర్య స్టాఫ్ రిపోర్టర్), కార్యదర్శిగా మేన్నేని రవీందర్రావు (మనం స్టాఫ్ రిపోర్టర్), కోశాధికారిగా ఎం. శ్రీనివాసరావు (నినాదం), ఉపాధ్యక్షులుగా రాగం రమేష్ (నేటి కీసరి స్టాఫ్ రిపోర్టర్), పిప్పరి శ్రీనివాస్ (9 న్యూస్ ), ఉత్తమ్ మహేష్ (సూర్య), కాసం శ్రీనివాస్ రెడ్డి (ప్రజా క్రాంతి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆముద లింగారెడ్డి (పృథ్వీ న్యూస్), సంయుక్త కార్యదర్శిలుగా బెజ్జారపు అన్వేష్ (ఆంధ్రప్రభ మెట్పల్లి), దూడ జీవన్ (దిశ), ముత్తినేని శ్రీనివాస్ (ఆదాబ్ హైదరాబాద్), అనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి), కార్యవర్గ సభ్యులుగా వేముల కృష్ణ కుమార్ (అన్వేషణ), చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్), మాకు రాజలింగం (నేటి కేసరి), చింత రోజా (చట్టం), బోర గళ్ళ లావణ్య (ప్రజా పక్షం), ముల్క రాజేశం (నేటి వార్త), మహమ్మద్ కిజర్ (ఆంధ్రప్రభ కోరుట్ల), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి), ఎండి ఆజం (ప్రజా తెలంగాణ), గొపడి నరేంద్ర రావు (ప్రజా సాక్షి), సిరిపురం శ్రీనివాస్ (పృధ్వి న్యూస్), ఎర్రం చందన్ కుమార్ (స్టార్ నైన్ న్యూస్), అట్ల నగేష్ (ప్రజా జ్యోతి), గుగ్గిల సత్యనారాయణ (మెట్రో ఈవినింగ్), ఎస్. ప్రవీణ్ కుమార్ (నేటి ఉదయం), జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బలిజ రాజారెడ్డి (కోరుట్ల), అన్నం కిషన్ రెడ్డి (జగిత్యాల), రేణికుంట శ్రీనివాస్ (జగిత్యాల) తదితరులు ఎన్నికయ్యారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యాంటీ నార్కోటిక్స్ మాదకద్రవ్యాలపై పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏఎస్ఐ మల్లయ్య కానిస్టేబుల్స్ శివాజీ లు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాలు అనగా గంజాయి, సిగరెట్, మత్తుపదార్థాలు, చెడు అలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉన్నత భవిష్యత్తు కల్పించుకోవడానికి విద్యార్థి దశ చాలా ముఖ్యమని డ్రగ్స్ కి బానిస అయినట్లయితే బైక్ రైడింగ్ సమయంలో యాక్సిడెంట్స్ జరగడం కుటుంబాలు నష్టపోవడం, ఆర్థికంగా వెనుక పడడం, డబ్బు సేకరించడానికి అనేకమైనటువంటి చీటింగ్, డబ్బు దొంగలించడం లాంటి కార్యక్రమాలు చేయడం అలవాటవుతుందన్నారు. అలాగే మొబైల్, వాట్సాప్ లో లింకులను క్లిక్ చేయడం, బెట్టింగ్ ఆటలకి అలవాటు పడడం వీటన్నింటిని తగ్గించుకోవాలని, మంచి మార్గంలో ఉంటూ మీ పాఠశాలలో ఉపాధ్యాయలు చెప్పేటువంటి మంచి విషయాలను నేర్చుకుని ఉన్నతమైనటువంటి చదువులు చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, కే. శంకర్, సిహెచ్. రామకృష్ణ, జీ. అన్నపూర్ణ , ఏ సురేష్, జె. రాధిక రాణి, పరమేశ్వర్ పాల్గొన్నారు.



## నేడు విధులలో చేరనున్న ఆర్జీ-3 జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు గురువారం విధులలో చేరనున్నారు. ఆయన గత నెల 21వ తేదీన అమెరికా కు సొంత పనుల మీద వెళ్లారు. దీంతో ఇంచార్జి జీఎం గా అడ్రియాల జిఎం కొలిపాక నాగేశ్వరరావు కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## కూచిపూడి కళాకారిణి నిర్వి రెడ్డికి అభినందన

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన హుజురాబాద్ పట్టణానికి చెందిన కూచిపూడి కళాకారిణి నిర్విరెడ్డి ని బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు. రాజమండ్రి రాధాకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో జూన్ 12 నుండి 15 వరకు జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో నిర్విరెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా కూచిపూడి లో హుజురాబాద్ ఖ్యాతిని నిలిపిన నిర్విరెడ్డిని ఆమె తల్లిదండ్రులు మహేందర్ రెడ్డి, వినోద లను బిజెపి జిల్లా గంగాడి కృష్ణారెడ్డి అభినందించారు. కూచిపూడి లో నిర్విరెడ్డి మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో సైతం పాల్గొని తగిన గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరణ

**సూర్య ఎండపల్లి**



భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు గ్రామ సభ కు అనూహ్య స్పందన లభించిందని.ఆవిష్కృతంగా ఉన్న సమస్యలపై రైతులు లిఖితపూర్వకంగా దరఖాస్తులు సమర్పించారు. గ్రామ రెవెన్యూ పరిధిలో వివిధ సమస్యలపై మొత్తం 142 దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ తెలిపారు. ప్రతి సమస్యను ఆన్లైన్ చేసి నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్,జూనియర్ సహాయకులు సాయి ,మహేష్ ,సుమలత రికార్డు అసిస్టెంట్ అనసూర్య, కంప్యూటర్ ఆపరేటర్ కరుణాకర్, శ్రీధర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్ల మార్కౌట్ పరిశీలన

**సూర్య గంగాధర**



గర్శకుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మార్కౌట్ ప్రక్రియను ఎంపీడీవో ప్రత్యేక అధికారి శ్రీ దమ్మని రాము పరిశీలించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కూపన్లు ఒక ఇంటికి 8 కూపన్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా ఇస్తున్నట్టు తెలిపారు.మండలంలో ని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులకు కూపన్లు ఇస్తున్నట్టు తెలిపారు లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని తెలిపారు , ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ శ్రీ గౌరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**సూర్య - మానకొండూర్**



కలిసి చదువుకున్న స్నేహితుడు మండలంలోని అన్నారం గ్రామానికి దాడి ఐలయ్య అకాల మరణం చెందడంతో స్నేహితుడి కుటుంబం కష్టాన్ని కొంతమేరకైనా తగ్గించాలని స్నేహితులు వారికి ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. బుధవారం అన్నారం ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిసి మరణించిన మిత్రుడి కుటుంబానికి 29,000/- రూ.ను జమ చేసి వారి చేతుల మీదుగా స్నేహితుడి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ డబ్బులను ఐలయ్య కుమార్తె పేరుపై ఫిక్స్ డు డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడి గణేష్, కత్తెర్ల మల్లికార్జున్, అంతగిరి రాములు, ఆరెల్లి రాజు, ఆవుల శ్రీనివాస్, కత్తర్ల రాజు, ఎండి రియాజ్,పులి సంపత్, పొట్టల సుమన్,ఆవుల సదయ్య,మర్రి ఓదెలు,అట్ల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ మౌనిక ప్రవీణ్ కుమార్ డిమాండ్**

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణంలోని మెట్ పల్లి రోడ్డు లోని, బాలాజీ వినాయకుల విగ్రహాలు తయారు చేసే అలవాల వినోద్ కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన కరెంటు షాక్ తో వినాయక విగ్రహాలు తయారు చేసే అల్వాల వినోద్, చనిపోవడం చాలా బాధాకరమని వారి యొక్క కుటుంబాన్ని పరామర్శిస్తూ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని అలాగే తన భార్య శైలజని ఆ యొక్క పిల్లల్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకొని వినోద్ భార్యకి ప్రభుత్వం తరఫున ఏదైనా చిన్న ఉద్యోగం ఇచ్చి లేదా వెంటనే 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని జగిత్యాల జిల్లా మంత్రి, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహదేవ్, ఎండి రఫీయుద్దీన్, బాల మారుతి, గంగులు, శ్రీనివాస్ ,వీరబత్తిని పాల్గొన్నారు.

# ఆపరేషన్ లో అంతరాయం

## -స్పందించిన వైద్య బృందం - తల్లిబిడ్డలు క్షేమం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల జరిగిన ఒక ప్రసవంలో ఊహించని సంఘటన జరిగింది. వైద్యులు సకాలంలో స్పందించడంతో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే... జమ్మికుంట కు చెందిన సౌమ్య అనే గర్భిణి ఉమ్మనీరు పోవడంతో ఆదివారం హుజురాబాద్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకొని వచ్చారు. సాధారణ ప్రసవం కోసం ఆమె కుటుంబం ఆసక్తి చూపినప్పటికి, ఉమ్మనీరు పూర్తిగా తగ్గిపోవడంతో ఆసుపత్రి వైద్యులు సిజేరియన్ చేయాలని సూచించారు. వెంటనే ఆమెకు శస్త్ర చికిత్స చేశారు. అయితే ఆపరేషన్ చివరి దశలో చర్మాన్ని సూది దారంతో కుడుతున్నప్పుడు చివరి రెండు కుట్లు వేస్తుండగా, దారం నుండి సూది ఊడిపోయింది. వెంటనే వైద్య సిబ్బంది గమనించి ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ స్ట్రక్చర్‌పై చూడగా ఎక్కడా సూది దొరకలేదు. దీంతో పేషెంట్ శరీరంలో ఉందేమోనని అనుమానంతో ఎక్స్-రే తీశారు. ఆ ఎక్స్-రేలో సూది చర్మం కింద ఉన్నట్లు గుర్తించి దానిని తొలగించి, మిగిలిన రెండు కుట్లు వేసి శస్త్రచికిత్సను పూర్తి చేశారు. ఇది కావాలని చేసింది కాదని, ఒక్కోసారి సూదులు విరిగిపోవడం లేదా దారం ఊడిపోవడం వంటివి సాధారణం గా జరిగే వేనని, ఈ సందర్భంలో సూదికి ఉన్న దారం ఊడి పోవ డంతో అది కనిపించకుండా పోయిందని, వెంటనే దాన్ని గుర్తించి ఎక్స్-రే సహాయంతో తీసేసి చికిత్స పూర్తి చేశామని, తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. కాగా ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆసుపత్రిలోనే క్షేమంగా ఉన్నారు. ఈ సందర్భంగా తమకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని సౌమ్య తెలిపింది.



# హైకోర్టు జస్టిస్ కె. లక్ష్మణ్ ని కలిసిన బార్ సభ్యులు

**సూర్య, హుజురాబాద్**



జిల్లా పోర్టు పోలియో జడ్జి, హైకోర్టు జస్టిస్ కె. లక్ష్మణ్ ని హుజురాబాద్ న్యాయవాదుల సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి హుజురాబాద్ లో అదనపు జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హుజురాబాద్ కోర్టుకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలను చీఫ్ జస్టిస్ కు పంపిస్తానని, వెంటనే ఖాళీగా ఉన్నటువంటి జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను భర్తీ చేస్తానని, అతి త్వరలోనే హుజురాబాద్ కోర్టును సందర్శిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రెటరి ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, ప్రధాన సలహాదారుడు అందె వెంకటేశ్వర రావు, హైకోర్టు న్యాయవాది కట్టంగూరి బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**



సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండేళ్లుగా చెల్లించాల్సిన రూ. 175 కోట్లు బకాయిలు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని, వెంటనే బకాయిలను విడుదల చేసి చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది ఎస్సీ పిల్లలు, 6 వేల మంది ఎస్టీ పిల్లలు చదువుకుంటున్నారని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలనే దృక్పథంతో కార్పోరేట్ విద్యను అందించాలని గత 20 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ స్కీం ద్వారా వేలాది మంది విద్యార్థులు తమ చదువులు చదువుతున్నారని అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రూ. 175 కోట్లు చెల్లించకుండా దళిత, గిరిజన విద్యార్థుల పట్ల తీవ్ర వివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరం బకాయిలు చెల్లించకపోగా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా పెండింగ్ బకాయిలు చెల్లించక పోవడం బాధ్యతారహిత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని, తమ గోడును వెల్లుబోసుకుంటూ ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని, దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎస్.బి.ఐ. ప్రమాద బీమా చెక్కును అందజేసిన రీజియనల్ మేనేజర్ ఏస్. వెంకటేశ్

**సూర్య, గంగాధర**



కరీంనగర్ జిల్లా గంగా ధర మండల కేంద్రం లోని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచ్ లో ప్రమాద బీమా చెక్కును కురిక్యాల గ్రామానికి చెందిన రీజనల్ మేనేజర్ ఎస్ వెంకటేష్ అందజే శారు.గత సంవత్సరం కురిక్యాల గ్రామానికి చెందిన మృతుడు ఒగ్గరి ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 1 న కరెంటు షాక్ తో మరణించగా. ఎస్బిఐ జనరల్ ఇన్స్యూరెన్స్ వేయి రూపాయలతో ప్రీమియం చెల్లించగా ఈ సందర్భంగా బ్యాంకు కు వచ్చిన బాధితులు సంబంధించిన ఇన్సూరెన్స్ గురించి బ్యాంకు కి వచ్చి మేనేజర్ ని కలవగా వారు ఇన్సూరెన్స్ క్లైమ్ చేసుకోవడం గురించి పూర్తి వివరాలు చెప్పి క్లెయిమ్ రావడానికి సహకరించినట్లు తెలిపారు. తెలిపారు.బాధిత కుటుంబానికి ఇరవై లక్షల రూపాయలుచెక్ ని మేనేజర్ వంశీధర్, సిఎం ద్వాస్ ప్రసాద్ కొసరి, జనరల్ ఏరియా మేనేజర్ కిరణ్ రెడ్డి, బీడీయం రాజు, బ్యాంక్ మాజీ సర్పంచ్ మేచినేని నవీన్ రావు చేతుల మీదుగా ,మృతుని భార్య ఉమ కి చెక్ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ వంశీధర్ మాట్లాడుతూ ఇట్టి ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ అవకాశాన్ని ప్రజలందరూ మహిళ సంఘాల వారు కూడా ఇన్సూరెన్స్ చేయుంచుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# సీఎం రేవంత్,ఎమ్మెల్యే సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలను ఏకధాటిగా విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంల చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో పాలాభిషేకం చేశారు. గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు.రేవంత్ సర్కార్ రైతు పక్షపాతిగా మరోసారి రుజువు అయిందన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్, ఒళ్ళాల కృష్ణహరి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ మునిగల రాజేందర్, గాజంగి రాములు, కట్టెకోల తార, ముద్దాం తిరుపతి,గుర్రం రమేష్, కడారి శంకర్, మావూరపు రాములు,బండారి అంజి, గ్రామ శాఖ అధ్యక్షులు,గన్ను సంజీవరెడ్డి,గ్రామ రైతులు,ప్రజలు,మండల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు

**సూర్య - మానకొండూర్**



మండలంలోని అన్నారం గ్రామంలోని గొల్లపల్లి వాడలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగిరి సంతోష్ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతాయని ఎవ్వరు కూడా అధైర్య పడద్దని అన్నారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్విని, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అట్ల కొండయ్య,కత్తెర్ల రాజయ్య,కత్తెర్ల స్వామి లక్ష్మయ్య,ఉప్పునూటి రామస్వామి,నాయకులు, తదితరలు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందాలి

## -ఎంఈఓ శ్రీనివాస్



**సూర్య, హుజురాబాద్**

క్రీడాసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది రాష్ట్రానికి మంచి పేరు తేవాలని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు క్రీడా పాఠశాలలు ఉన్నాయని, వాటిల్లో ప్రవేశం పొందడం వల్ల మంచి క్రీడాకారులు తయారవుతారని అన్నారు. ప్రతి మండలంలో ఎంపికైన వారిని జిల్లా స్థాయిలో పోటీలు పెట్టి ఎంపిక చేస్తారని, చివరికి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారికి ప్రవేశం లభిస్తుందని అన్నారు. రెండు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న పిల్లలు పోటీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి పిడి చిరుత, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, పి. ప్రవీణ్ కుమార్, కే. రేణుక, డి. సత్యానందం, టి. భాగ్యలక్ష్మి, సొల్లు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## - గంగాధర ఎస్సై వంశీ కృష్ణ

**సూర్య, గంగాధర**



గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు. గంగాధర మండలం నరేంద్ర విద్యాలయం లక్ష్మీదేవిపల్లి లో విద్యార్థులకు మాదక ద్రావ్యల నిర్మూలన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాల న్నారు. గంజాయి, డ్రగ్స్ బానిస అయితే అనారోగ్యం బారిన పడుతారని అన్నారు. అనవసరమైన ఫోన్ కాల్స్, బంధువులు జబ్బుపడ్డారని, ఇబ్బందుల్లో ఉన్నారని ఫోన్ వస్తే నమ్మవద్దని అన్నారు. వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలి అన్నారు. మెసేజ్, లింక్ వంటివి ఓపెన్ చేయవద్దన్నారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఎస్సై స్వాతి, పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో మొదలైన గ్రూపు రాజకీయాలు

- ఓటు బ్యాంకు ఉన్న కమ్యూనిటీ పెద్దలను మచ్చిక చేసుకుంటున్న ఆశావహులు
- ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల గురించి లీకులు ఇవ్వడంతో అలర్ట్ అయిన ఆశావహులు
- రిజర్వేషన్ తమకే అనుకూలంగా వస్తుందని ధీమా
- గల్లీల్లో చెప్తే పది ఓట్లు పడే పెద్దలను మంత్రులు, ఎమ్మెల్యేలకు పరిచయం చేస్తూ బల ప్రదర్శన
- అన్ని వర్గాలను కలుపుకు పోతున్న లీడర్లు




**సూర్య కొడిమ్యాల**

లోకల్ బాడీస్ ఎన్నికలను ప్రభుత్వం సన్నదం అవుతూ ఉండటంతో పోటీలో ఉండాలనుకు ఒటున్న లీడర్లు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు ప్రభుత్వ పెద్దలు పదే పదే లీకులు ఇవ్వడం తో ఆశవాహుళ గుండెల్లో గుబులు మొదలైంది ప్రభుత్వ కార్యక్రమం లో నజర్ పడేలా హడావుడి చేస్తున్నారు ప్రధానంగా వారి అనుచరులను అక్కడికి తీసుకోచ్చి తమ బలాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు అలాగే ఓటుంబ్యాంకు ఉన్న నాయకులను మచ్చిక చేసుకునే ప్రయత్నం ప్రారంభించారు వారి మధ్య చాలా గ్యాప్ ఉన్న అవన్నీ పక్కన పెట్టి ఎన్నికల్లో తమ గెలుపుకోసం పని చేయాలని కోరుతున్నారు. వారిని ఫార్మ్ హౌస్ కి వ్యవసాయ క్షేత్రలకు, గ్రామంలో జరిగే పండగకు పిలిచి వారికీ బ్రహ్మండమైన దావత్ లు ఏర్పాట్లు చేస్తున్నారు మంత్రులు, ఎమ్మెల్యేలకు సన్నిహితంగా ఉండే నాయకులను కలుస్తున్నారు ఫలానా సీటుకు తమ పేర్లను సిఫార్సు చేయాలని చాపకింద నీరుల ప్రయత్నాలు మొదలెట్టారు ఎమ్మెల్యేలతో సత్సంబంధాలు ఉన్న లీడర్లు ఫలానా సీటు తమకే కేటాయించాలని తెరమీదకు తెస్తున్నట్లు గుసగుసలు గ్రామాల్లో రానున్న ఎన్నికల్లో పోటీలో ఉండేది తామేనని ప్రచారం కూడ మొదలెట్టారు



**- రిజర్వేషన్ పై ఉత్కంటగా ఎదురు చూపు**

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఎలా ఉంటయనే అనే దానిపై అధికార పార్టీ లీడర్లు, ఆశవాహుళ్ళో ఉత్కంట నెలకొంది ఏడ్లుగా పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న వారు రిజర్వేషన్ లు తమకు అనుకూలంగా రావాలని ఆశగా చూస్తున్నారు పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలాల్లో గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు వారి కేడర్ ని సిద్ధం చేయనుకున్నారు రిజర్వేషన్ కలిసోస్తే వీరిని అదృష్టం వరించనుంది మారితే మాత్రం పోటీలో కొత్తవారు లేదా చోట లీడర్లు తెరమీదకు వచ్చే అవకాశం ఉంది.

## భార్యతో గొడవపడి కెనాల్‌లో దూకిన భర్త

**సూర్య, హుజురాబాద్**



కుటుంబ విషయంలో భార్యతో, ఆమె కుటుంబ సభ్యులతో గొడవపడి కోపోద్రిక్తుడైన భర్త ఆవేశంతో పక్కనే ఉన్న హుజురాబాద్ కాకతీయ కెనాల్ లో దూకాడు. వివరాలలోకి వెళితే నల్గొండ జిల్లా నకిరేకల్ కు చెందిన శివరాత్రి సైదులు (26) గత కొంత కాలంగా హుజురాబాద్‌లో బావులు తవ్వే దాని కోసం హుజురాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల కుటుంబ విషయంలో సైదులు భార్యతో గొడవపడ్డాడు. భార్యాభర్తల గొడవ గురించి తెలుసుకున్న భార్య సోదరుడు వచ్చి బెదిరించడంతో సైదులు కోపోద్రుక్తుడై సమీపంలోని కెనాల్లో దూకాడు. సమాచారం అందుకున్న ఫైర్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. కెనాల్లో దూకి అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని స్థానికుల సహాయంతో బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితునికి తీవ్ర గాయాలయ్యాయి.

## పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మ హత్య

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారంగా రేండ్ల రామస్వామి (74 ) అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడేవాడు. అతనికి మోకాలు చిప్ప నొప్పులు కూడా ఉండేవని,అయితే తేదీ ఈనెల 16న తీవ్రమైన కడుపునొప్పి భరించలేక ఎన్ని ఆసుపత్రులు తిరిగిన తగ్గట్లేదు అని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్నట్లు తెలిపారు. ఇంట్లోనీ కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 17 న చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు.ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ గారు తెలిపారు.

# సెటిల్ మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సివిల్ మ్యాటర్‌లో దూరి పోలీసులు అరాచకాలు సృష్టిస్తున్నారు
- పోలీసుల వేధింపులతోనే బీఆర్ఎస్ నేత కుంటయ్య ఆత్మహత్య
- కుంటయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కాంగ్రెస్ హయాంలో సెటిల్ మెంట్ లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కే.తారకరామారావు విమర్శించారు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదుచేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. మాజీ ఎంపీటీసీ టిఆర్ఎస్ నేత కర్కబోయిన కుంటయ్య మంగళవారం ఆత్మహత్యకు పాల్పడగా బుధవారం కేటీఆర్ సిరిసిల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టబోమన్న ఆయన, తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు.మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైం దన్నారు. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని, ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ, మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతాం న్నారు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే



వత్తాసు పలక డంతో కుంటయ్య మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకు న్నాడని తెలిపారు.విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికులా కుంటయ్య పనిచేశారని కొనియాడారు. ఆయన ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటు ందని హామి ఇచ్చారు.ఈరోజు కుంటయ్య కి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు.ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుం బానికి మనో ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకు న్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంట ందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు. కేటీఆర్ వెంట టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, తుల ఉమా, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, అక్క రాజు శ్రీనివాస్, మాట్ల మధు, గజబింకర్ రాజన్, కోడి అంతయ్య కుంటయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**.సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించా రు. అంగన్ వాడి కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.టాయిలెట్ లేని అంగన్ వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి వెంటనే టాయిలెట్స్ నిర్మించాలని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సరిగ్గా పనిచేస్తే అంగన్వాడి కేంద్రాలకు ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్వైజర్లు నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ అంగన్వాడి సెంటర్ లను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు రాబోయే 6 నెలల కాలంలో అక్షరాలు, సంఖ్యల గుర్తింపు, రాయడం వంటి అంశాలలో పురోగతి రావాలని, పూర్వ ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించాలని ఎక్కడ దాచాల్సిన అవసరం లేదని, సరైన రిపోర్ట్ లను అందించాలని అన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల తల్లిదండ్రులతో ప్రతి నెలా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పెట్టి బరువు, ఎత్తు ఎంత ఉంది ,ఎటువంటి పౌష్టిక ఆహారం అందిస్తున్నాం, విద్య ఎలా అందుతుంది వాటి అంశాలను వివరించాలని కలెక్టర్ తెలిపారు.సఖీ సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల రికార్డులు పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, అంగన్వాడీ తర్వాత వారు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు. బుధవారం సిఐటియు జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కో-కన్వీనర్ ఇందూరి సులోచన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జూలై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల మెడకు ఉరితాడు లాంటి 4 లేబర్ కోడ్ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి ఔట్ సోర్సింగ్, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ అపరేటింగ్ విధానాన్ని రద్దు చేసి ,సమాన పనికి సమాన వేతనం అమలు చేయట్లేదు వెంటనే అమలు చేయాలి నెలకు కనీస పింఛన్ 9000 అమలు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి పెన్షన్ తో సహా సామాజిక భద్రతలో భాగస్వామ్యం చేయాలి పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించాలి. బోనస్ ప్రావిడెంట్ ఫండ్ అర్హత పై ఉన్న సీలింగ్ తొలగించాలి. గ్రాట్యువిటీ మొత్తాన్ని పెంచాలి 45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసి యూనియన్ ఏర్పాటు చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా చేయాలి పెరిగిన ధరలను నియంత్రించాలి. పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంటగ్యాస్ పై సెంట్రల్ ఎక్సైజ్ పనులను తగ్గించాలి. ఆహార భద్రత చట్టం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా చేయాలి. విద్యుత్ బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలి. విద్యుత్ ప్రవేటీకరణను ఆపాలి. ఫ్రీ పేరు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయరాదని అన్నారు.. ప్రజలు పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించకుండా పరిశ్రమ యజమాని లేదా పని చేయించుకుంటున్న యజమానిగా వారు వివరిస్తున్నారు. నూతన విద్య విధానాన్ని 2020 ను రద్దు చేయాలి. కార్మికులందరికీ గృహ నిర్మాణం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుకుండా ఆ భూములను ప్రైవేటు కార్పొరేట్లకు అప్పచెప్పు సంవత్సరాల తరబడి లీజుకు ఇవ్వడాన్ని ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులపై సమగ్ర విధానాన్ని రూపొందించి వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నదని అన్నారు గత 100 సంవత్సరాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో అమలు చేసి దేశంలో అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని చూస్తుంది దీనివల్ల కార్మికులు తీవ్ర అన్యాయానికి గురి అయ్యి శ్రమ దోపిడికి గురి అవుతారు కాబట్టి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సంఘాలు ఏకాభిప్రాయం సూచిస్తుంది జూలై 9 లోపు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అన్నారు. 2025 - 26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్, నాయకులు వెంకట చారి, బోర శేఖర్, వినోద్, కుమార్, చౌదరి, ఎల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన, నూతన తహసీల్దార్ కృష్ణ చైతన్య

**సూర్య, కోరుట్ల రూరల్**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ని కోరుట్ల మండల నూతన తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందచేశారు.

# వృద్ధుల కేసుల పరిష్కారానికి టాస్కా కృషి,

## - సీనియర్ సిటిజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య, కోరుట్ల రూరల్**



వయో వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ విశేషంగా ముద్దుల జీవనాధారుల కోసం టాస్క కృషి చేస్తోందని, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో బుధవారం సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం నిర్వహించారు.. ఈ సందర్భంగా 16 మంది విశిష్ట వయో వృద్ధులను సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే మూడు నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫో ద్దీన్ , సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**సూర్య, ఎలిగేడు**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లో పూర్తిగా విఫలమైందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, పార్టీ మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు లు ఆరోపించారు. బుధవారం ఎంపీడీఓ భాస్కర్ రావు కు పలు డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికల లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని అన్నారు.గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందడం లేదని, అందులో ఇందిరమ్మ కమిటీల ఇచ్చిన జాబితా ను ఉన్నతధికారిలు మరొకసారి పరిశీలించాలన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే కేవలం తన సొంత గ్రామం ప్రక్కనున్న గ్రామాలకు సంక్షేమ పథకాలను అందిస్తు మిగతా గ్రామాలపై వివక్షత చూపిస్తున్నారని అన్నారు. అన్ని గ్రామాల ప్రజలు ఓట్లేస్తేనే గెలిచావారనిగుర్తుంచుకోవాలన్నారు. మిగతా గ్రామాలపైవివక్షత చూపడం సరికాదన్నారు. గ్రామీణ ప్రజలు ఆరు గ్యారంటీలను అడుగుతారని భయంతో బీఆర్ఎస్ నాయకులను విచారణ పేరుతో కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతుబంధు నిధులను ఇప్పటివరకు ఇవ్వకుండా కేవలం ఎన్నికలు ఉన్నాయన్న భయంతో కొద్దిమంది రైతులకు మాత్రమే ఖాతాల్లో జమచేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు న్యాతరి పోచయ్య, కవ్వంపల్లి బాపయ్య దుర్గయ్య, శ్రీనివాస్, నారాయణ,చీకటి సంతోష్ , కొత్తిరెడ్డి శాంతిరెడ్డి, బాసంపల్లి రాజేష్ ,వినోద్, శ్రావణ్ ,నరేష్ యాదవ్, గొల్లే లక్ష్మన్, జల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# అధికారుల వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడానికి ప్రత్యేక శిక్షణలు

## - జిఎంలు బండి వెంకటయ్య, వెంకటరామిరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

అధికారుల వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను యాజమాన్యం ఏర్పాటు చేస్తుందని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య, కార్పొరేట్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డీ) వెంకటరామిరెడ్డి లు అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని నర్సంద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్%-%2వ బ్యాచ్ ను ఈ నెల 18వ తేదీ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు 4 రోజుల పాటు అధికారులకు ఇన్-హౌస్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్షిప్, టీం వర్క్, పర్సనాలిటీ డెవలప్మెంట్, గోల్స్ అచీవ్మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. "ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మన అధికారులకు తమ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచు కోవడానికి, సమర్థవంతమైన నాయకత్వ నైపుణ్యాలను అలవరచుకోవడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తున్నాయి. ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీ మరియు కార్మిక సంబంధాల వాతావరణంలో మానవ వనరుల ప్రాభవాన్ని పెంచే కోణంలో ఈ శిక్షణ ఫలదాయకంగా నిలవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. "వర్క్ ప్లేస్లో ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ అనేవి ప్రతి అధికారిక పరిపక్వతకు మూలసూత్రాలు. ఈ నాలుగు రోజుల శిక్షణ ద్వారా అధికారులలో ఆత్మవిశ్వాసం పెరిగి, వారంతా తమ విధుల్లో మరింత ఉత్తమంగా రాణించాలని కార్పొరేట్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డీ) వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం నిమ్ ఎస్పి.జవీద్ అక్మల్ హుస్సైనీ, ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ జగదీష్, శిక్షణ తరగతులకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు పీ.ఆర్.పీ డబ్బులు ఇప్పించండి

## - ఎనర్జీ సెక్రటరీ ని కలిసిన అధికారుల సంఘం నాయకులు


**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే అధికారులకు పీ.ఆర్.పీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ బుధవారం ఎనర్జీ సెక్రటరీ నవీన్ మిట్టల్ కు కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీ.ఎం.ఓ.ఏ) అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కలిసి వినతిపత్రం అందించారు. హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ఎనర్జీ సెక్రటరీ నవీన్ మిట్టల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి అధికారులకు సంబంధించిన ప్రధాన హక్కు అయిన పీ.ఆర్.పీ డబ్బులు చెల్లించాలని కోరారు. మిగతా హక్కులు కూడా త్వరితగతిన అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో త్వరలో సింగరేణి వ్యాప్తంగా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# అడ్రియాల గనిలో యోగా శిక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏపిఏ డివిజన్ పరిధిలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో బుధవారం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ఉదయం యోగ క్లాస్ మేనేజర్. సునీల్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ మధు, అండర్ మేనేజర్ వీరన్న, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం పిట్ సెక్రటరీలు ఇప్ప గంగాధర్, మందల కొమురయ్య, నికోలాస్, సూపర్వైజర్స్ సునీల్, రాపోలు వివేక్, యోగా ట్రైనర్ బాలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# రెస్క్యూ సూపరింటెండెంట్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ లోని రామగుండం రెస్క్యూ సూపరింటెండెంట్ గా ఇటీవల గంట రాజేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు బుధవారం ఓసీపీ-2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్(ఏ ఆర్ టిపి) ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి బొకే అందించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ స్టేషన్ ఇన్స్ట్రక్టర్ నరసింహామూర్తి, బ్రి-గేడ్ మెంబర్స్ జక్కుల కిషన్ రావు, ఆక్టివ్ రెస్క్యూ ట్రైనుడు పర్సన్స్ బుద్దా శ్రీనివాస్, తోకల సమ్మయ్య, జాడి మోహన్, సాయి కుమార్, ప్రశాంత్, ఎండి.రసూల్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారుల్లో ఓపిక, సహనం లేకపోవడం ద్వారానే తరచూ ప్రమాదాలు

**- ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపకూడదు- రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**



వాహనదారుల్లో ఓపిక, సహనం లేకపోవడం ద్వారా చాలా మంది సిగ్నల్ జంపింగ్లు, రాంగ్ రూట్ డ్రైవింగ్ లు చేయడమే కాకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం ద్వారా తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు రామగుండం ట్రాఫిక్ సీఐ బోనాల రాజేశ్వర్ రావు, సిబ్బంది సహకారంతో బుధవారం పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు కొన్నిసార్లు ప్రమాదాల నుంచి తప్పించుకున్నా... ఎప్పటికైనా ప్రమాదాల బారిన మాత్రం పడాల్సి వస్తుందని హెచ్చరించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం రహదారి ప్రమాదాల బారిన పడి లక్ష అరవై ఐదు వేల మంది ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుందని, ఉంటే కాకుండా ఐదు నుంచి ఆరు లక్షల మంది తీవ్రంగా గాయాలపాలై మంచానికే పరిమితం కావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరఫ్, అమెరికా వంటి దేశాల్లో డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే అనేక పుస్తకాలు చదవడంతో పాటు ప్రత్యేక శిక్షణ తర్వాత పరీక్షకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రూల్స్ సమగ్రంగా తెలిసిన వారికే అక్కడ లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందని కానీ మన దగ్గర అటువంటి పరిస్థితులు లేవని అన్నారు. రోడ్ సేఫ్టీ అంటే...అందరి సహకారం ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ నేర్చుకొని, మంచి శిక్షణ సంస్థ వద్ద డ్రైవింగ్?లో శిక్షణ తీసుకోవాలని ఏసిపి ప్రజలను కోరారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, చలనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనదారులను ఆపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సీఐ బోనాల రాజేశ్వర్ రావు, పెద్దపల్లి సీఐ అనిల్, మంచిర్యాల సిఐ సత్యనారాయణ, రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ లు జి.హరిశేఖర్, ఎన్.రామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాధి ముబారక్ సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఒక కోటి ఏడు లక్షల పన్నెండు వేల నాలుగు వందల పన్నెండు రూపాయల విలువ గల నూటా ఏడు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కలతో పాటు,కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన పది లక్షల యాభై నాలుగు వేళ రూపాయల విలువగల ముప్పై ఏడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, లబ్ధిదారులకు అందజేశారు.నియోజకవర్గ ప్రజలు ఇలాంటి సమస్యలు వచ్చిన వారు నన్ను సంప్రదిస్తే వారికి ఎల్లవేళలా నా తోడ్పాటు ఉంటుందని, ఆయన అన్నారు.

## మహిళ మెడలో నుండి మంగళసూత్రం దొంగతనం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామానికి చెందిన సొన్నాయి టెంకం రామచంద్ర భార్య లక్ష్మి ఇంట్లో నిద్రిస్తుండగా దొంగలు మెడలోని మంగళసూత్రం లాక్కొని వెళ్లారు. అదేవిధంగా గ్రామ శివారులోని పలు ఇళ్లలో చోరీకి యత్నించినట్లు గ్రామస్తులు తెలియజేశారు. అర్ధరాత్రి పూట దొంగలు ( హల్‌చల్ చేయడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై మల్లేష్ దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**- ఎంపిడివో లలిత**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కమాన్ పూర్ ఎంపిడివో లలిత అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో 20 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుజాత, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దళిత బడుగు బలహీన వర్గాల సామాజిక నాయకునికి ఘన నివాళి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దళిత బడుగు బలహీన వర్గాల సామాజిక సేవా నాయకుడు ముంబై మాల సంఘం నాయకులు బియ్యాల గణపతి ముంబైలోని ఆస్పిటల్ లో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఉదయం సాయన్ శ్మశాన వాటికలో బందు మిత్రులు కుటుంబ సభ్యులు దళిత సంఘాల నాయకులు ఆయన అంతిమ యాత్ర లో పాల్గొని ఆయన అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ అంతిమ యాత్రలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆలిండియా అంబేద్కర్ యువజన యువజన సంఘం జాతీయ నాయకులు డాక్టర్ కాయితి శంకర్ హాజరై ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు త్వరలోనే తెలంగాణలోను, ముంబైలోను సంతాప సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివంగత గణపతి గారి జిల్లా జగిత్యాల కట్లకుంట గ్రామస్తుడు. అయితే ఆయన కుటుంబం తన తండ్రి నుంచి ఇతని వరకు ముంబై మహానగరంలోనే స్థిరపడ్డారు . ఆయనకు ముగ్గురు కుమారులు ఓ కుమార్తె. అయితే దివంగత గణపతి మహానగరంలో సామాజిక కార్యాలు అనేకం నిర్వహించారు. అతను మాల మాదిగల పురాతన సంఘమైన “ఆంధ్రా హరిజన సేవ సంఘం”లో క్రియశీల పాత్ర పోషించిన ఘనత ఉంది. ఈ నివాళిలో ముంబైలోని పలు సామాజిక సంఘాల ప్రతినిధులు హాజరైయ్యారు. ముంబై తెలుగు మాల సంఘం అధ్యక్షుడు కె. సాయన్న, బైరీ రాజేశ్వర్, బూరం జనార్ధన్, తాళ్ళ శంకర్, లక్మ కైలాస్, రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ప్రముఖులు ఆనంచు సుధాకర్, మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు యూనిఫాం అందజేత

**సూర్య-గోదావరిఖని:**



విద్యార్థుల శరీర ఆకృతికి అనుగుణంగా సరైన కొలతలతో ఈ ఏడాది యూనిఫామ్ లను కుట్టించడం జరిగిందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ అన్నారు. ఈ మేరకు బుధవారం అశోక్ నగర్ లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేసే యూనిఫామ్ లను అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్దిష్ట కొలతలతో యూనిఫామ్ లు కుట్టడం వలన కొందరి శరీర ఆకృతికి సరిపోక వదులుగా, బిగుతుగా ఉన్నాయనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ ఏడాది ఒక్కో విద్యార్థి కొలతను తీసుకొని కుట్టించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా 533 మంది విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య, పాఠశాల హెడ్ మాస్టర్ మల్లేశం, మెప్మా టిఎంసి మౌనిక, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు. అదేవిధంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మినీ ట్యాంక్ బండ్ చెరువుగా గుర్తించిన మల్కాపూర్ చెరువును రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుద్ధి చేశారు.

## వృద్ధురాలి మెడలో నుండి రెండున్నర తులాల బంగారం చోరీ

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని గద్దలపల్లి (ధర్మారం) గ్రామంలో బుధవారం తెల్లవారు జామున కందుకూరి లక్ష్మి బాయ్ (60) సంవత్సరాలు ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారుజామున 3 గంటల సమయంలో దొంగలు ఆమె మెడలో నుంచి రెండున్నర తులాల బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు లాక్కొని పారిపోయారు.లక్ష్మీబాయికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉండగా రెండు సంవత్సరాల క్రితం కొడుకు మరణించాడు.ఆమె చిన్న కూతురుతో ఇంట్లో నివసిస్తుంది.ఇటీవల చిన్న కూతురు బంధువుల ఇంటికి వెళ్ళింది.ఈ సంఘటనతో గద్దలపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.సంఘటన స్థలాన్ని మంథని పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన సం కే సృజన, ఎండి చాంద్ పాషా కూతురుకు, కల్యాణ లక్ష్మి, మరియు షాది ముబారక్. చెక్కులతో పాటు మరో ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ అందజేసినట్టు, గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు, కపాల లక్ష్మణ్ కూతురుకు అరవై వేలు వన తడుపుల సునీతకు, పదహారు వేల ఐదు వందల చొప్పున చెక్కులను కల్లూరు గ్రామ నాలుగు కుటుంబాలకు సీఎంఆర్, కళ్యాణ లక్ష్మి షాపు మబారక్ చెక్కులు రావడం అభినందనీయమని, అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామ టిఆర్ఎస్ నాయకులు. సంకె రాకేష్, జగన్ రావు, మహా తేజ, అజయ్ శేఖర్, రాహుల్, మనోజ్ కృష్ణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 వర్క్ షాప్ ఇంచార్జి గా రాంరెడ్డి

**- జిఎం వెంకటయ్య ను కలిసి విధులలో చేరిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 వర్క్ షాప్ డిజిఎం ఎర్రం వెంకట్రామ్ రెడ్డి బుధవారం విధులలో చేరారు. ఆయన శ్రీరాంపూర్ ఏరియా వర్క్ షాప్ నుండి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఆరు వారాలు అమెరికా లో ఉండి తిరిగి రావడం జరిగింది. గతంలో ఇదే వర్క్ షాప్ లో ఎస్ఈ గా విధులు నిర్వహించారు. ఇక్కడ ఎజిఎం గా ఉన్న ఎర్రన్న భూపాలపల్లి కి బదిలీ కావడంతో రాంరెడ్డి ని ఇక్కడికి బదిలీ చేశారు. ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య ను కలిసి విధులలో చేరారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు...ఆఖరి రోజు 78 దరఖాస్తులు

**- రామగిరి తహసీల్దార్ పి.సుమన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారం పేట గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం రెవెన్యూ సదస్సు జరిగింది. బుధవారం పేట, రాజాపూర్ రెవెన్యూ నుంచి 78 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ పి.సుమన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఆర్ఐలు పొనగంటి సంపత్, కె.మహేష్, గడ్డం రవిశంకర్, మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ బుద్దార్తి బుచ్చయ్య, పాల్గొన్నారు. రామగిరి మండలం లో రెవెన్యూ సదస్సులు ముగిశాయని అధికారులు తెలిపారు.

## బర్ల” ను అక్కున చేర్చుకున్న మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించిన మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అక్కున చేర్చుకున్నట్లు తెలిసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ను మాజీ ఎంపిపి తోట చంద్రయ్య, ముస్త్యాల శ్రీనివాస్, దాసరి శివ, బర్ల శ్రీనివాస్ తో కలిసి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. క్రమశిక్షణతో పార్టీకి పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

**-జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఆర్జీ-3, ఏపీఏ జిఎం కొలిపాక నాగేశ్వర రావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయిన టువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుధవారం జిఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో జిఎం కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ఉద్యోగుల కోసం విశ్రాంతి గది నిర్మించడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా మందిరానికి ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేయడం, వ్యాయామశాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, వ్యాయామ పరికరాలను మరమ్మతు




చేయించడం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఏరియా ఉద్యోగులకు మిఠాయి పొట్లాలు ఇవ్వడం, గతంలో మాదిరిగానే ఉద్యోగులకు సి.యం.పి.ఎఫ్. చిట్టీలు అందించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులను ఆర్జీ -3 ఏరియాకు పంపించడం, స్టోర్ కీపర్ టెక్నీషియన్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ అటెండెంట్, ప్యూన్ పోస్టులను భర్తీ చేయడం, ఉపరితల గని క్వారీలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసినటువంటి శిశు సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ఆయాకు పెండింగ్లో ఉన్న జీతం ఇవ్వడం, సెక్యూరిటీ కార్యాలయం, డిస్ట్రిబ్యూషన్ పాయింట్, చెక్ పోస్ట్ లలో కిటికీలు, కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో పడమర వైపు కాలువ నిర్మించడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎం కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు సాయి కృష్ణ, శ్రీనివాస్ రావు, టి.మల్లిక, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు చిట్టా వెంకటరమణ, జంగేటి రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, అధికారులు చంద్ర శేఖర్, సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మానేరు పై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజ్జన్న

**సూర్య ఓదెల**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతు ందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు.ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుత ం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసి ంచారు. ఓదెల ప్రాంతం చివరి ఆయక ట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతిం చవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ**

మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారు లకు సూచించారు.వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈ ఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకా రం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడా నికి సాధ్యం అవుతుందని అన్నారు. కార్యక్రమ ంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, అంతటి అన్నయ్య గౌడ్ , పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సమగ్ర విత్తన చట్టం 2025 పై కర్ర పత్రం విడుదల చేసిన రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్

**-రచన ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపలి**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**




తెలంగాణ రాష్ట్రంలో నూతన తీసుకువసున్నా సమగ్ర విత్తన చట్టం 2025 పై ప్రత్యేకంగా తయారు చేసిన కర్ర పత్రం రామగుండం అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ , మనాలీ ఠాగూర్ చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడులు గుడేటి రాజేష్, తిప్పరపు శ్రీనివాస్, లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్,గటు రమేష్, జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఇరికి రాజేశ్వరి, అంతర్గమ్ యువ నాయకుడు సందిటి అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్

**- శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ లో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామికి కార్మిక, ఉపాధి, మైనింగ్, ఫ్యాక్టరీల మంత్రిగా చోటు కల్పించగా బుధవారం సెక్రటేరియట్ సెకండ్ ఫ్లోర్ లో తనకు కేటాయించిన ఛాంబర్ లో గడ్డం వివేక్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా వివేక్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన అనుచరులు పెద్ద ఎత్తున సెక్రటేరి యట్ కు తరలివచ్చారు. పెద్దపెల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు గంగుల సంతోష్, కోలిపాక సంపత్, నక్క రమేష్,లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంత్రిని ఆయన చాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లను ఘనంగా సన్మానించారు.

# అసత్యపు మాటలు చెప్పేవారిని నమ్మొద్దు

**- పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్**

**సూర్య నిజాంసాగర్**



ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని అసత్యపు మాటలు చెప్పేవారిని ప్రజలు నమ్మి మోసపోవద్దని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ లు అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడారు. జుక్కల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికే మంజూరయ్యాయని అదనంగా మరో ఐదు వందల ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా జరుగుతుందన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో ల ఆధ్వర్యంలో గతంలోనే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీల ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను విడుదలవారీగా నిర్మాణ పనులు జరిగే తీరును బట్టి బిల్లుల విడుదల సవ్యంగా కొనసాగుతుందని అన్నారు.జుక్కల్ నియోజకవర్గం లో నిజాంసాగర్ మండలానికి చెందిన జయ ప్రదీప్ అనే వ్యక్తి గత 35 సంవత్సరాలుగా టిడిపి, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అంటూ నిలకడ లేకుండా పార్టీలలో తిరుగుతూ జనాలను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అదనంగా మంజూరు చేయిస్తానని చెప్తూ డబ్బులకు ఆశపడి మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఆయన మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు.ఈ విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుర్రపు శ్రీనివాస్ పటేల్, ప్రజాపండరి, లక్ష్మయ్య, రాజారాం, బాల్ సాయిలు, అజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల జమ

**సూర్య జూలపల్లి**



రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులు మండలంలో రైతన్నల ఖాతాల్లోకి చేరాయి. ఈరోజు (జూన్ 18, 2025) 3 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులందరికీ ఎకరానికి రూ.6000 చొప్పున నిధులను వారి ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తెలిపారు.

**8526 మంది రైతులకు లబ్ధి:**

వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తెలిపిన వివరాల ప్రకారం ఈ విడతలో మండలంలోని 8526 మంది రైతులకు లబ్ధి చేకూరింది. వీరందరికీ కలిపి రైతు భరోసా నిధులు రూ.57112773 జమ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులు తమ సాగు ఖర్చులను కొంత వరకు తగ్గించుకోవడానికి,ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తుందన్నారు.

**మిగిలిన రైతులకు త్వరలో నిధులు:**

ప్రస్తుతం 3 ఎకరాల వరకు ఉన్న రైతులకు నిధులు జమ చేసినప్పటికీ, ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులందరికీ కూడా త్వరలోనే రైతు భరోసా నిధులు జమ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ముఖ్యమైన హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

**పథకం లక్ష్యాలు, ప్రాధాన్యత:**

రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో ఒకటి. రైతులను ఆర్థికంగా ఆదుకోవడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, అన్నదాతలకు భరోసా కల్పించడం ఈ పథకం ముఖ్య లక్ష్యాలు. పెట్టుబడి సాయం అందించడం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయడానికి, ఇతర సాగు అవసరాలను తీర్చుకోవడానికి ఈ నిధులు ఉపయోగపడతాయి.

## అడ్రియాల గనిలో యోగా శిక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ పరిధిలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో బుధవారం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ఉదయం యోగ క్లాస్ మేనేజర్. సునీల్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ మధు, అండర్ మేనేజర్ వీరన్న, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం ఫిట్ సెక్రటరీలు ఇప్ప గంగాధర్, మందల కొమురయ్య, నికోలాస్, సూపర్వైజర్స్

# సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు

## -ప్రతిష్ఠాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక -మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం -ఈ నెల 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో ప్రదానం -సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ హర్షం

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ద ప్రతిష్ఠాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్ లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షుడు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు.



ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ నేనావత్ బలరాం నాయక్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న నేనావత్ బలరాం నాయక్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడిగా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్స్ ను కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతి విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు , కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.

## పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ...

- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి

- ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్

సూర్య, కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ లో బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు పట్టణాలను గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ పదవుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావున పదవులు ఆశించే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామాల పట్టణాల మండల వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య చికిత్సకు తరలింపు.

సూర్య, కాల్వ శ్రీరాంపూర్



ఈనెల 8న ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య చికిత్సకు ఎంపికైన 46 మందిని బుధవారం కల్లేపల్లి సాగర్ ఆధ్వర్యంలో చికిత్స కోసం హైదరాబాద్ కు బస్సులో తరలించారు. ఆలయ ఫౌండేషన్ నిరుపేదలను కంటి వైద్య శిబిరానికి హైదరాబాదుకు తరలించడం పట్ల పలువురు నాయకులు అభినందించి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆడెపు రాజు,బంగారు రమేష్, మాదాసి సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, ఒడ్నాల శ్రీనివాస్, తాండ్ర సురేష్, నేతాజీ, రాకేష్ ,సతీష్, కొండల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్‌కు సన్మానం.

సూర్య, కాల్వ శ్రీరాంపూర్ 01.

కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రిక లో పనిచేస్తున్న బాలే శివప్రసాద్ ఇటీవల జరిగిన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(ఐజేయు) పెద్దపెల్లి జిల్లా ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి శివప్రసాద్ ను శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పొన్నమ నేని దేవేందర్ రావు, బంగారు రమేష్, గాజనవేన సదయ్య, మంద వెంకన్న ,ఆడెపు రాజు, ఒరుగంటి కొమురయ్య గౌడ్, అరెల్లి రమేష్, మొగిలి సదానందం ,పొట్యాల మొండయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు , మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం, శ్రావణ్ ,సంపత్, మల్లారెడ్డి, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య, పెద్దపల్లి ప్రతినిధి



చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు కలెక్టర్ డైట్ కాంట్రాక్ట్ అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ రెండు సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

సూర్య, కోరుట్ల

కళ్యాణ లక్ష్మి షాధి ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేసినారు.కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 10,712,412/- ఒక కోటి ఏడు లక్షల పన్నెండు వేల నాలుగు వందల పన్నెండు రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు..కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి చెందిన 1,054,000/- పది లక్షల యాభై నాలుగు వేల రూపాయల విలువగల 37 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినారు.

## అంకితభావంతో వృత్తి ధర్మాన్ని పాటిస్తున్న ఏఈ జగదీష్.

- ఏ ఈ జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.

సూర్య, కాల్వ శ్రీరాంపూర్



అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సకాలంలో గుత్తేదారులకు బిల్లులు వచ్చే విధంగా ఎంబీలు తయారు చేస్తూ మండల నాయకుల మన్ననలు పొందిన అధికారి పంచాయతీరాజ్ శాఖ ఏఈ జగదీష్ బాబు అని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ ఆవరణలో ఏఈ జగదీష్ 58 వ జన్మదిన వేడుకలను సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామీణ గుత్తేదారు నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు మంచి అధికారిగా పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, ఎస్ ఈ చక్రవర్తి, డి ఈ లు దేవేందర్, రాజమౌళి ,రవీందర్, ఎంపీడీవో పూర్ణచందర్ రావు, మాజీ ఎంపీపీ ఈద సత్యనారాయణ రెడ్డి, ఏ పీ ఓ మంజుల, ఎంపీఓ ఆరిఫ్, సూపరింటెండెంట్ శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు పొన్నమ నేని దేవేందర్ రావు, బంగారు రమేష్, మాదాసి సతీష్, మంద వెంకన్న ,ఆడేపు రాజు, దాసరి స్వామి, బండ రవీందర్ రెడ్డి,ఒరుగంటి కొమురయ్య గౌడ్, అరెల్లి రమేష్, అటికం శంకరయ్య గౌడ్,మొగిలి సదానందం ,పొట్యాల మొండయ్య, సబ్బని రాజమల్లు , తీగల నాగరాజు, సొన్నాయి టెంకం శివరామకృష్ణ,మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, మోహన్, రామచంద్రం, శ్రావణ్ ,సంపత్, మల్లారెడ్డి, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

సూర్య, కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని శ్రీరాంపూర్, కునారం పి హెచ్ సి ల వైద్య సిబ్బంది,గ్రామకార్యదర్శులకు సీజనల్ వ్యాధులపై మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, దోమలు పుట్టకుండా-కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జ్వరము, వాంతులు, విరేచనాలు వంటివి సంభవించినపుడు సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. శ్రీనివాస్, డా. మహేందర్, డా.భావన, ఎంపీడీవో పూర్ణచంద్రర్ రావు, వైద్య సిబ్బంది సిహెచ్ఓ సరస్వతి, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ ఈ ఓ లు శ్రీనివాస్ వినీత్, లక్ష్మణ్, నీరజ, సరోజ, ఏఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ప్రారంభమైన టెట్ పరీక్షలు

సూర్య, సెంటినరీ కాలనీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెట్ పరీక్షలు బుధవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైనాయి. మొదటి రోజున ఉదయం జరిగిన పరీక్షల్లో 48 మందికి గాను కేవలం 12 మంది మాత్రమే హాజరైనారు. సాయంత్రం 100 మంది అభ్యర్థులకు 86 మంది హాజరు కాగా, 14 మంది గైర్హాజరైనారని ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణ తీరుపై పరిశీలకులను జిల్లా విద్యాశాఖ పంపించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్సై పెట్టెం చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

